క్లుప్తంగా

వేంకటేశ్వరస్వామికి విశేష పూజలు



పూజలందుకుంటున్న వేంకటేశ్వరస్వామి

జామి: మండలంలోని భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ వద్ద కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు వరప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో శనివారం విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

రెడ్‌క్రాస్ కో ఆర్డినేటర్‌గా గోవిందరాజులు



నియామకపత్రం అందుకుంటున్న గోవిందరాజులు

చీపురుపల్లి: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చీపురుపల్లి శాఖ కోఆర్డినేటర్‌గా పట్టణంలోని ఆంజనేయపురానికి చెందిన రిటైర్డ్ ఆర్‌ఈసీఎస్ ఉద్యోగి బీవీ గోవిందరాజులను ఏకగ్రీవంగా నియమించారు. ఈ మేరకు సొసైటీ జిల్లా చైర్మన్ కేఆర్‌డీ ప్రసాద్ నుంచి గోవిందరాజులు శనివారం ఉత్తర్వులు అందుకున్నారు. ఇప్పటికే మానవీయత స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోవిందరాజులకు రెడ్‌క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు అప్పగించడంతో పలువురు అభినందనలు తెలియజేశారు.

చలివేంద్రం ప్రారంభం



ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

గజపతినగరం: స్థానిక ప్రధాన రహదారిలో ఆర్యవైశ్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆర్య వైశ్య సంఘం నాయకులు శనివా రం ప్రారంభించారు. ఎండల తీవ్రత తగ్గే వరకు చలివేంద్రం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు వద్దాది మహే శ్వరరావు, కందుల గుప్త, టి.సర్వేశ్వరరావు, కె.అయ్యప్ప సాయి, ఆరిశెట్టి వెంకట భాస్కరరావు, వరదా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై లోకేశ్వరరావు

మెరకముడిదాం: మండలంలోని గాతాడ గ్రామంలో ఎస్సై బి. లోకేశ్వరరావు సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించి ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఎవ్వరూ గొడవలకు పాల్పడకూడదన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు.

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

లక్కవరపుకోట: గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి సంబంధించి జమ్మాదేవిపేట గ్రామ సమీపంలోని మహాత్మ జ్యోతీబా పూలే గురుకుల పాఠశాల కేంద్రంగా శనివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ కేంద్రంలో 267 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 226 మంది హాజరయ్యారని ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ పాత్రో తెలిపారు.

కార్తికేయునికి క్షీరాభిషేకం

విజయనగరం టౌన్: పూల్‌బాగ్ లక్ష్మీగణపతి కాలనీలో కొలువైన 60 అడుగుల సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి శనివారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, స్వామి ఉపాసకుడు కర్రి వెంకటరమణ సిద్ధాంతి ఆధ్వర్యంలో స్వామివారికి వేకువజాము నుంచే పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బేతా కృష్ణారావు, కార్యదర్శి ఇసరపు శ్రీనివాస గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు దువ్వు శ్రీనివాసరావు, కోశాధికారి వారణాశి సతీష్‌కుమార్, బెహరా కూర్మారావు, ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే పారదర్శక పాలన



ఎం.కొత్తవలసలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య,ఎమ్మెల్సీ సురేష్‌బాబు

- అర్హులందరికీ పార్టీలకతీతంగా పథకాలు అందించాం
- రూ.1,800 కోట్లతో గజపతినగరం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య

బొండపల్లి: అవినీతి రహిత, పారదర్శక, సంక్షేమ పాలన సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, సుపరిపాలన కొనసాగాలంటే జగన్ సీఎంగా కొనసాగాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని ఎం.కొత్తవలస, మరువాడ, జె.గుమడాం,కొత్తపాలెం గ్రామాల్లో శనివారం సాయంత్రం ఎమ్మెల్సీ పి.సూర్యనారాయణమూర్తిరాజు(సురేష్ బాబు)తో కలిసి ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు వారికి ఘన స్వాగ తం పలికారు. గ్రామాల్లో ర్యాలీ అనంతరం నిర్వహించిన ప్రచార సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి నెలకొల్పిన గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఎక్కడా అవినీతి,అక్రమాలకు తావు లేకుండా, పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందజేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. వలంటీర్ల ద్వారా ప్రతీనెల ఒకటో తేదీ ఉదయాన్నే వృద్ధులు, దివ్యాంగులు, వితంతు వులకు ఇళ్ల వద్దే పింఛన్ అందజేశామని,ప్రత్యేక వాహనాల ద్వారా ఇంటి వద్దకే రేషన్ సరుకులు సరఫరా చేశామని వివరించారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం సమప్రాధాన్యం ఇచ్చిందని అన్నారు. కరోనా వంటి కష్ట కాలం లో కూడా ఏఒక్క పథకాన్ని ఆపకుండా అమలు చేసిన దేశంలో ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. గజపతినగరం నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరగనంత అభివృద్ధి ఈ ఐదేళ్లలో జరిగిందని పేర్కొన్నారు. నాడు–నేడులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రు లను అభివృద్ధి చేశామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంత తారు రోడ్లను పునరుద్ధరించామని, కొన్ని గ్రామాలకు కొత్తగా తారురోడ్లు వేశామని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం ఈఐదేళ్లలో రూ.1,800 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరించారు. టీడీపీ నాయకుల మాయమాటలు, బూటకపు హామీలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. మే13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, విజయనగరం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.వి.ప్రభాజీరాజు, ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బొద్దల చిన్నం నాయుడు, మాజీ ఎంపీపీ బండారు బంగారం, నియోజకవర్గ జేసీఎస్ ఇన్‌చార్జి ఈదుబిల్లి కృష్ణ, వైఎస్సార్‌సీపీ యువ నాయకులు బొత్స సాయిగురునాయుడు, నాయకులు కోరాడ సత్యనారాయణ, కర్రోతు మాధవ్, దాసరి శివప్రసాద్, మంత్రి గోవింద, సాలాపు పెంటంనాయుడు, వేమలి వెంకటరావు, బొడ్డు మాధవ్, పల్లి రఘు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి అనుసరించాలి

- డీఎస్పీ ఆర్.గోవిందరావు



లక్కవరపుకోట : గేదెలవానిపాలెంలో మాట్లాడుతున్న డీఎస్పీ గోవిందరావు



కొత్తవలస: దెందేరులో గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న సీఐ చంద్రశేఖర్

లక్కవరపుకోట: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ అనుసరించాలని విజయనగరం డీఎస్పీ ఆర్. గోవిందరావు అన్నారు. మండలంలోని గేదెలవానిపాలెంలో ఎన్నికల నియమావళిపై శనివారం రాత్రి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయలో ఎవ్వరూ తగాదాల జోలికి వెళ్లకూడదన్నారు. ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అలాగే కొత్తవలస మండలం దెందేరు గ్రామంలో సీఐ చంద్రశేఖర్ ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్.కోట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హెచ్.ఉపేంద్ర, ఎల్.కోట ఎస్సై ఆర్.గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

వయోజనులకూ క్షయవాధి నివారణ టీకాలు

- వైద్యాధికారి సీతల్‌వర్మ



సిబ్బందికి టీకాలపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి సీతల్‌వర్మ

కొత్తవలస: వచ్చేనెల 16వ తేదీ నుంచి వయోజనలకు కూడా క్షయవ్యాధి నివారణ టీకాలు వేయానున్నట్లు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి సీతల్‌వర్మ అన్నారు. ఈ మేరకు పీహెచ్‌సీ ఆవరణలో శనివారం ఆరోగ్య సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇంతవరకు చిన్న పిల్లలకు మాత్రమే క్షయ నివారణ టీకాలు వేసేవారమని, ఈ నెల 16వ తేదీ నుంచి 18 సంవత్సరాలు పైబడిన వారికి కూడా టీకాలు వేస్తామని చెప్పారు. గర్భిణులు, బాలింతలు, హెచ్‌ఐవీ , క్యాన్సర్, అవయవ మార్పిడి చేసుకున్నవారు, ఆరు నెలలకు ముందు రక్తమార్పిడి చేసుకున్న వారు, దీర్ఘకాలిక రోగులకు టీకాలు వేయకూడదని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ కృపా, సిబ్బంది రమణమ్మ, బేబీ రాణి, సూరిదేముడు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందుల్లేకుండా చర్యలు

- ఎంపీపీ పొట్నూరు ప్రమీల



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పొట్నూరు ప్రమీల

గుర్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పొట్నూరు ప్రమీల అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశాల్లో తప్పనిసరిగా తాగునీరు, ఓఆర్‌ఎస్ ద్రావణం అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు శీర అప్పలనాయుడు, కెల్ల సొసైటీ చైర్మన్ కేవీ సూర్యనారాయణరాజు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, పొట్నూరు సన్యాసినాయుడు, ఎంపీడీఓ వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

- డీఎస్పీ చక్రవర్తి



రావివలసలో మాట్లాడుతున్న డీఎస్పీ చక్రవర్తి

చీపురుపల్లి: ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డీఎస్పీ ఏఎస్ చక్రవర్తి కోరారు. మండలంలోని రావివలసలో శనివారం రాత్రి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి వివాదాలు, గొడవలకు పాల్పడకూడదన్నారు. యువత కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్ నాశనమవుతుందన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓట్లు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై కె.కిరణ్‌కుమార్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

వాహన తనిఖీలు



వాహన తనిఖీలు చేస్తున్న అధికారులు

దత్తిరాజేరు: ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కోమటిపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు ముమ్మరంగా కొన సాగుతున్నాయి. చెక్ పోస్ట్ అధికారి నాగేశ్వరరావు, సిబ్బంది శనివారం ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్ అధికారి మాట్లాడుతూ ఎన్నికలకోడ్ అమలులో ఉన్నందున వాహనాల్లో ఎక్కువ మొత్తంలో తరలించే వస్తు, సామగ్రికి సంబంధించిన రసీదులు తప్పనిసరిగా ఉండాలని వాహన చోదకులకు సూచించారు. అక్రమంగా మద్యం తరలించినా, రూ. 50 వేలకు మించి నగదు తీసుకెళ్లినా సీజ్ చేస్తామని పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి, సంక్షేమం

ఐదేళ్లుగా సంక్షేమ పాలన అందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. రానున్న రోజుల్లో కూడా వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందన్నారు. చీపురుపల్లి,గజపతినగరం, ఎస్.కోట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స సత్యనారాయ ణ, బొత్స అప్పలనరసయ్య, విజయనగరం, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థులు బెల్లాన చంద్రశేఖర్, బొత్స ఝాన్సీలక్ష్మికి మద్దతుగా గ్రామాల్లో జోరుగా శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



చీపురుపల్లి రూరల్: గరివిడి మండలం శివరాం ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ కుమారుడు డాక్టర్ సందీప్, తదితరులు



వేపాడ: చినగుడిపాలలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, ఏఎంసీ చైర్‌పర్సన్ కస్తూరి, తదితరులు



చీపురుల్లి: చింతలకొత్తూరులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, ఇప్పిలి అనంతం, బెల్లాన త్రినాథ్, ఇప్పిలి గోవింద్, తదితరులు



గంట్యాడ: కొర్లాం గ్రామంలో ఉపాధి పనుల వద్ద ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య కుమారుడు సాయిగురునాయుడు



కొత్తవలస: వియ్యంపేటలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ,జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి



గజపతినగరం: కెంగువలో వేతనదారులతో మాట్లాడుతున్న నాయకుడు మండల సురేష్, జెడ్పీటీసీ గార తవుడు



బొండపల్లి: ముద్దూరులో వేతనదారులతో మాట్లాడుతున్న ఎంపీపీ చలంనాయుడు



దత్తిరాజేరు: మర్రివలసలో ప్రచారం నిర్వహిస్తున్న బొత్స సాయి గురునాయుడు

సంక్షేమ రాజ్యానికి పట్టం కట్టండి



ముషిడిపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి



ముషిడిపల్లిలో ఎమ్మెల్యే కడుబండితో కరచాలనం చేస్తున్న మహిళలు

శృంగవరపుకోట: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని, సంక్షేమ రాజ్యం కొనసాగా లంటే జగనే సీఎంగా ఉండాలని, అందుకు మీ ఆశీస్సులు అందించాలని ప్రజలను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరా వు కోరారు. ఎస్.కోట మండలంలోని ముషిడిపల్లి, కిలంపాలెం పంచాయతీల్లోని పలు గిరిజన గ్రామల్లో శనివారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం సాగించారు. ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేను మేళతాళాలు, కోలాటాలు, చిరతలతో, పూలజల్లులతో ఘనంగా స్వాగతించారు. ఎమ్మెల్యేకు మహిళలు కుంకుమపెట్టి, హారతులిచ్చారు. జగనన్న రాజ్యం రావాలి, శ్రీనన్న పాలన కావాలి అంటూ నినాదాలతో గ్రామాల్లో ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ఆలోచించి సీఎం జగన్ నవరత్నాలు పథకాలను అమలు చేశారని, వలంటీర్, సచివాలయ వ్యవస్థలను నెలకొల్పి ప్రభుత్వాన్ని ప్రజల ముంగిటకు తెచ్చారన్నారు.నా పాలనలో మీకు మంచి జరిగిందనిపిస్తేనే ఓటు వేయండి అని ధైర్యంగా అడిగే నాయకుడు జగన్ ఒక్కరే ఉన్నారన్నారు.

జగన్ వస్తేనే సంక్షేమం కొనసాగుతుంది

మాజీ ఎమ్మెల్యే హైమావతి, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు మాట్లాడుతూ జనం కోసం నిలబడ్డ జగన్ సీఎంగా వస్తేనే సంక్షేమం కొనసాగుతుం దన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, ఎస్‌కోట ఎమ్మెల్యేగా శ్రీనివాసరావును, విశాఖపట్నం ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మిని గెలిపించాలని కోరారు. స్టేట్‌ఫో క్ అకాడమీ డైరె క్టర్ వి.రాంబాబు, వైస్ ఎంపీపీ పి.వి.రమణ, పార్టీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, జేసీఎస్ ఇన్‌చార్జి వాకాడ సతీష్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

మా మద్దతు కడుబండికే..

- ఎల్.కోట మండల యూత్



ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును సత్కరిస్తున్న ఎల్.కోట మండల యూత్ సభ్యులు

కొత్తవలస: వైఎస్సార్‌సీపీ ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావుకే తమ మద్దతు ఉంటుందని ఎల్.కోట మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువత స్పష్టం చేసింది. ఈ మేరకు ఎల్.కోట మండలంలోని చందులూరు, గనివాడ, నిడగట్టు, గేదెలవానిపెలం, వేచలపువానిపాలెం, మల్లివీడు, గంగుబూడి, సర్పింపేట, కళ్లేపల్లి, సీతారామపురం, జమ్మాదేవిపేట, రెల్లిగౌరమ్మపేట, తలారి, కొట్యాడ, దాసుళ్లపాలెం గ్రామాలకు చెందిన యువకులు కొత్తవలస మండలం అర్ధన్నపాలెం గ్రామం సమీపంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుని శనివారం కలిసి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే గెలుపు కోసం పనిచేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ ఎల్.కోట మండల యువజన అధ్యక్షుడు తూర్పాటి అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తూర్పాటి వరలక్ష్మి, గుమ్మడి సత్యనారాయణ, యడ్ల కిశోర్‌కుమార్, బోకం అప్పారావు, డి.సాయిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

• చేసిన మేలును వివరించండి



పార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న నరసింహమూర్తి, జైహింద్‌కుమార్

గంట్యాడ: ఎన్నికల సమయం దగ్గరపడుతోందని, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేయాలని వైఎస్సార్‌సీపీ మండల నాయకులకు జెడ్పీటీసీవర్రి నరసింహమూర్తి, పార్టీ జిల్లా ఎస్సీసెల్ విభాగం అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్ సూచించారు. రామవరం గ్రామంలో పార్టీ మండల నాయకులతో శనివారం వారు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని, ప్రతి కుటుంబానికి కలిగిన మేలును ప్రజలకు వివరించాలని సూచించారు. గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పలనరసయ్య, విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ విజయానికి అంతా కృషి చేయాలన్నారు. ప్రతీ కార్యకర్త ప్రచారంలో పాల్గొనేలా చూడాలన్నారు. ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు జాగరపు అప్పారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు చలుమూరి వాసుదేవరావు, నాయకులు పి.నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వృత్తిపరమైన అంశాలపై అవగాహన

- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ కనక సుందరరావు



ముఖ్య అతిథి కనక సుందరరావును సన్మానిస్తున్న అసోసియేట్ డీన్, కళాశాల సిబ్బంది

చీపురుపల్లి రూరల్ (గరివిడి): విద్యార్థులు కళాశాల జీవితంలోనే వృత్తిపరమైన అంశాలపై అవగాహన ఏర్పరచుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌కే కనక సుందరరావు అన్నారు. గరివిడి పశు వైద్యశాలలో ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వంహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కనక సుందరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో పశుసంవర్థకం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అలాగే సమాజంలో పశువైద్యుల పాత్ర కూడా అంతేస్థాయిలో పెరిగిందని చెప్పారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో పశు వైద్యులు చేస్తున్న కృషి వల్ల ఎంతోమంది రైతులకు మేలు జరుగుతోందన్నారు. అనంతరం పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతకుముందు ముఖ్య అతిథి కనక సుందరరావును సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ మెట్ట మురళీధర్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

• వైఎస్సార్‌సీపీలోకి చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మెరకముడిదాం: మండలంలోని గాదెలమర్రివలస గ్రామానికి చెందిన వలిరెడ్డి నారాయణరావు, అతని కుటుంబ సభ్యులు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. సర్పంచ్ అట్టాడ దేవ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్వీ రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, సంగంరెడ్డి వెంకటలక్ష్మి సమక్షంలో శనివారం రాత్రి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా వలిరెడ్డి నారాయణ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలన చూసి పార్టీలో చేరినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.